www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 27 ఏప్రిల్ 2024 | 8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

ప్రచారానికి మరింత పదును

- నామినేషన్ల పర్వం ముగియడంతో దూకుడు పెంచిన అభ్యర్థులు
- నాలుగు నియోజకవర్గాల్లో పవన్ సభలు
- ఎత్తులు పైఎత్తుల్లో నేతలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల పర్వం ముగియడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గడపగడపకు ప్రచారం చేస్తూ రాత్రుళ్లు వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో నువ్వా నేనా అన్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇంటింటికీ తిరగడంతో పాటూ కరపత్రాలను పంచుతూ, మైకుల ద్వారా, సోషల్ మీడియా వేదికగా ప్రచారం ఊపందుకుంది.

సార్వత్రిక ఎన్నికల పోరు ఈసారి రసవత్తరంగా సాగుతోంది. అన్ని నియోజకవర్గాల్లోనూ గట్టి పోటీ నెలకొంది. కాకినాడ పార్లమెంటు స్థానంలో త్రిముఖ పోరు ఖాయమవ్వడంతో సానుభూతి కలిసి వస్తుందనే ధీమాతో వైసిపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ తరపున మాజీ కేంద్రమంత్రి ఎంఎం. పల్లంరాజు బరిలో ఉండగా ఇండియా కూటమి తరపున ఆయన ప్రచార షెడ్యూల్ ఖరారు చేసుకుని తిరుగుతున్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంకును కాపాడుకోవడంతో పాటు ఇండియా కూటమి మద్దతుతో సిపిఎం, సిపిఐ నేతలతో కలిసి ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇటు జనసేన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ కూడా కూటమి అభ్యర్థులతో కలిసి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మరోవైపు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ప్రధానంగా పిఠాపురంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తుండగా ఆయన తరుపున సినీ, టివి ఆర్టిస్టులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈనెల 27న నాగబాబు తనయుడు హీరో వరుణ్ తేజ్ కూడా గొల్లప్రోలు మండలంలో ప్రచారం చేయనున్నారు. మరోవైపు ఆయనకు గట్టి పోటీ ఇస్తున్న వైసిపి అభ్యర్థి వంగా గీత కూడా వ్యూహ, ప్రతి వ్యూహాలతో ప్రచారం ముమ్మరం చేశారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సామాజిక తరగతుల వారీగా ఓటర్లను తమ వైపునకు ఎలా తిప్పుకోవాలనే అంశాలపై ప్రధానంగా ఆమె దృష్టిని సారిస్తున్నారు. తునిలో వైసిపి అభ్యర్థి, మంత్రి దాడిశెట్టి రాజా వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. నేరుగా వెళ్లి ప్రచారం చేసే దానికంటే ముఖ్య నాయకులను కలిసి సమీకరణలు చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీల నేతలకు గాలం వేస్తున్నారు. ప్రధానంగా టిడిపి సీనియర్ నేత యనమల కృష్ణుడు తాజాగా టిడిపికి రాజీనామా చేశారు. శనివారం సిఎం జగన్ సమక్షంలో దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో ఆయన వైసీపీ కండువా కప్పుకోనున్నారు. దీంతో అక్కడ టిడిపికి గట్టి దెబ్బ తగిలినట్టయ్యింది. కాకినాడ సిటీలో టిడిపి అభ్యర్థి వనమాడి కొండబాబు సైతం తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ సంఘాల నాయకులు, ద్వితీయ శ్రేణి పెద్దలతో ఆయన సమావేశాలు నిర్వహిస్తూ టిడిపి విజయానికి సహకరించాలని కోరుతున్నారు. సాయంత్రం రోడ్డు షోలు ద్వారా టిడిపి మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారంలో దూకుడు పెంచారు. ఇటు కాకినాడ సిటీ ఎంఎల్ఎ, వైసిపి అభ్యర్థి ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మరోసారి పాగా వేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మెజారిటీ ఓటర్లను తన వైపుకు తిప్పుకునే విధంగా వ్యూహాలు రచిస్తున్నారు. పెద్దాపురం, జగ్గంపేట,ప్రత్తిపాడు, కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో కూడా అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. స్వయానా అభ్యర్థులతో పాటుగా వారి వారి కుటుంబ సభ్యులు సైతం ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో పవన్ సభలు

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లాలోని రెండు రోజులపాటు నాలుగు నియోజకవర్గాల్లో జరగనున్న ఎన్నికల సభల్లో పాల్గొననున్నారు. శనివారం పెద్దాపురం, కాకినాడ రూరల్ 2లో..

సిపిఎం మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న ఉమామహేశ్వరరావు, అరుణ్ తదితరులు

రాజమండ్రి పార్లమెంట్‌లో బిజెపిని ఓడించండి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం పార్లమెంట్ బరిలో నిలిచిన బిజెపిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు అన్నారు. సిపిఎం కార్యాలయంలో సిపిఎం ఎన్నికల ప్రణాళికను సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్‌తో కలిసి ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన మతతత్వ బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. రాజమండ్రి పార్లమెంట్ బరిలో నిలిచిన బిజెపి అభ్యర్థి పురందేశ్వరిని ఓడించాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలి స్తామన్న హామీని మోడీ విస్మరించారు. ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించారన్నారు. విభజన హామీలను పూర్తిగా బిజెపి సర్కారు పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు.. దేశ సంపదను అంబానీ, అదానీలకు దోచిపెడుతుందన్నారు. రాష్ట్రానికి గుండెకాయవంటి విశాఖ ఉక్కును ప్రయివేటుపరం చేసేందుకు చూస్తుందన్నారు. ఇలాంటి మతతత్వ పార్టీకి రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి పార్లమెంట్ బరిలో నిలిచిన వైసిపి అభ్యర్థినీ ఓడించాలన్నారు. వైసిపికి ఓటు వేసినా బిజెపికి వేసినట్టేనన్నారు. సిపిఎం, ఇండియా వేదిక బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి గిడుగు రుద్రరాజును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పవన్, ఎస్ఎస్.మూర్తి, జువ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో భారీగా మద్యం స్వాధీనం

-నాలుగు చోట్ల దాడులు

-రూ.80 లక్షల విలువైన మద్యం బాటిళ్లు సీజ్

8లో

వైసిపి అవినీతి కోటలు బద్దలు కొడదాం

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

సభలో మాట్లాడుతున్న పవన్‌కళ్యాణ్

ప్రజాశక్తి - రామచంద్రపురం

వైసిపి అవినీతి కోటలు బద్దలు కొడదామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. ద్రాక్షారామ బోస్ బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కులాల రాజకీయాలను జనసైన వ్యతిరేకిస్తుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కార్మిక వర్గానికి, మహిళలకు అండగా ఉంటామన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మాట్లాడేందుకు కేవలం 10 నిమిషాలే సమయం ఉందని అందువల్ల ఎక్కువగా మాట్లాడ లేకపోతున్నానని అన్నారు. మళ్లీ వచ్చేటప్పుడు అన్ని విషయాలు చర్చించుకుందాం అని ఆయన అన్నారు. రామచంద్రపురం సీటు జనసేనదే అయినప్పటికీ పొత్తుల్లో భాగంగా టిడిపికి ఇవ్వాల్సి వచ్చిందన్నారు. 175 స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు పోటీలో ఉన్నారనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. అనంతరం అభ్యర్థులు వాసంశెట్టి సుభాష్, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాథూర్‌ను, మండపేట టిడిపి అభ్యర్థి జోగేశ్వరరావును ఆయన పరిచయం చేశారు. కిక్కిరిసిన జన సందోహం మధ్య జరిగిన ఈ బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ కేవలం 10 నిమిషాలు మాత్రమే మాట్లాడారు దీంతో పవన్ అభిమానులు కొంత నిరాశకు గురయ్యారు. సాయంత్రం 2లో..

కార్టూ'నిజం'



తునిలో టిడిపికి భారీషాక్

పార్టీకి, పదవికి యనమల కృష్ణుడు రాజీనామా
నేడు జగన్ సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - కోటనందూరు

తుని నియోజకవర్గంలో టిడిపికి భారీ షాక్ తగిలింది. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సోదరుడు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు పార్టీ సభ్యత్వానికి, పదవికి రాజీనామా చేశారు. శుక్రవారం తునిలో తన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. సోదరుడు యనమల రామకృష్ణుడు తనను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు కాదని టిక్కెట్‌ను ఆయన కుమార్తె దివ్యకు ఇప్పించుకున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు తనతో మాట్లాడారని, ఎంఎల్‌సి ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. కాని తన అన్న రామకృష్ణుడుకు ఎంఎల్‌సి, ఆయన అల్లుడికి నామినేటెడ్ పోస్టు ఇచ్చేలా బాబుతో ఒప్పందం చేసుకుని తనకు అన్యాయం చేశారన్నారు. నాలుగు దశాబ్ధాలకుపైగా తాను టిడిపి అభివృద్ధికి, తునిలో టిడిపి బలోపేతానికి కృషి చేశానని తెలిపారు. స్వార్ధ రాజకీయలకు తాను బలైపోయానని తెలిపారు. అందుకే పార్టీని వీడానిన తెలిపారు. శనివారం తాడేపల్లిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరుతున్నట్టు ప్రకటించారు. ఆయన వెంట పోలనాటి శేషగిరి, లెక్కల భాస్కర్, దెబ్బ శీను, తదితరులున్నారు.

నామినేషన్లను పరిశీలించిన ఎన్నికల అధికారులు

పాల్గొన్న అధికారులు, ఓటర్లు

చంద్రవరం గ్రామంలో ఓటరు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం చంద్రవరం గ్రామ పంచాయితీ శుక్రవారం తహశీల్దార్ మరియు కొవ్వూరు నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి యం.సావిత్రి, ఎంపిడిఒ నాతి బుజ్జి కలిసి సంయుక్తంగా ఓటర్లను చైతన్యవంతం చేయడం ద్వారా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటర్లను శుక్రవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటూ విలువైనదేనని, మే 13 న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే ఎన్నికల కమిషన్ వారు ఈసారి ఎన్నికలలో 85 సంవత్సరాలు నిండిన వారికి, నిర్దేశిత పర్సంటేజి అంగవైకల్యం కలిగిన వారికి హోమ్ ఓటింగ్ ద్వారా ఇంటి వద్దనే ఓటు వేసుకొనే అవకాశం కల్పించిందని తెలిపారు. హోమ్ ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి మే 2 వ తేదీన ఎన్నికల సిబ్బంది వచ్చి, ఓటరు ఇంటి వద్దనే ఓటు వినియోగించుకొనే అవకాశం కల్పిస్తారని అన్నారు. ఒకవేళ ఎవరైనా హోమ్ ఓటింగ్ ఆప్షన్ ఎంచుకుని మే 2న ఇంటి వద్ద అందుబాటులో లేకపోతే మే 8న మరొక సారి వస్తారన్నారు. అప్పుడు కూడా అందుబాటులో లేకపోతే ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశం కోల్పోతారని, కాబట్టి హోమ్ ఓటింగ్ కొరకు ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో, వారు తప్పనిసరిగా మే 2న వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని అన్నారు. ఏ ఒక్కరి ఓటూ నిరుపయోగం కాకుండా ఓటును అందరూ వినియోగించుకోవాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇసి నాగేశ్వర రావు, పంచాయితీ కార్యదర్శి, విఆర్ఒ, బిఎల్ఒలు, సచివాలయ సిబ్బంది మరియు ఓటర్లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-చాగల్లు

కొవ్వూరు నియోజకవర్గం పరిధిలో చాగల్లు మండల సహాయ ఎన్నికల అధికారి మరియు తహశీల్దార్ యం.సావిత్రి, ఎంపిడిఒ నాతి బుజ్జి చాగల్లు మండలం లోని మల్లవరం గ్రామ పంచాయితీ పరిధిలో గల 138 వ పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల కమిషన్ వారు (పిడబ్ల్యుడి) విశాలాంగుల మోడల్ పోలింగ్ స్టేషన్ గా ఎంపిక చేశారని అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ర్యాంపు నిర్మాణం, వీల్ చైర్ల అందుబాటు, పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు, ఎన్నికల సిబ్బంది సీటింగ్ ఏర్పాటు, సంబంధిత పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేయవలసిన సమాచారం తెలిపే బోర్డులు, విద్యుత్ సౌకర్యం, మురుగుదొడ్ల సౌకర్యం తదితర అంశాలను వారు పరిశీలించారు. సుమారు 46 మంది దిడబ్ల్యుడి ఓటర్లు ఈ కేంద్రంలో అందరు ఓటర్లతో పాటు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఈ పరిశీలన లో పంచాయితీ కార్యదర్శి కమల, విఆర్ఒ, బిఎల్ఒలు ఉన్నారు.

చాగల్లులో పోలీసు కవాతు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు. కొవ్వూరు రూరల్ సిఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చాగల్లు గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీస్ అధికారులు గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేసుకోవచ్చని తెలిపారు చాగల్లుఎస్ ఐ పి నాగరాజు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని. దానికి పోలీసు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తామన్నారు

ప్రజాశక్తి-యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికలకు సంబ ంధించి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలో అభ్యర్థుల నామినేషన్లను శుక్రవారం ఎన్నికల అధికారులు పరిశీలించారు. వివరాలు ఇవి..

అమలాపురం అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి నామినేషన్ వేసిన 21 మందిలో శుక్రవారం నిర్వహించిన నామినేషన్ పరిశీలనలో ఐదుగురు నామినేషన్లు తిరస్కరణకు గురి కాబడ్డాయని మిగిలిన 16 మంది నామినేషన్లు అంగీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. నామినేషన్ అంగీకరించిన వారిలో గుర్తింపు పొందిన జాతీయ పార్టీలకు సంబంధించి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేసిన జంగా గౌతమ్, బహుజన సమాజ్ పార్టీ తరపున నామినేషన్ వేసిన యాళ్ల దొరబాబు, వైసిపి తరపున నామినేషన్ వేసిన రాపాక వర ప్రసాదరావు, టిడిపి తరపున నామినేషన్ వేసిన గంటి హరీష్ మాధుర్ ఉన్నారన్నారు.గుర్తింపు పొందిన జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీలకు సంబంధించి తెలుగు నవ గర్జన పార్టీ తరపున కాట్రు నాగబాబు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున కాప కళ్యాణ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున కృష్ణమాత, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున గిడ్డి జ్ఞాన ప్రకాశరావు, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమొక్రటిక్ తరపున పాతూరు రమేష్, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ సెక్యులర్ తరపున భూసిమ్ రమణమ్మ, జాతీయ జనసేన పార్టీ తరపున జిల్లెల్ల రమేష్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎడ్ల రాజేష్, జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున యాలంగి రమేష్ నామినేషన్లు అంగీకరించారు. అదేవిధంగా ఇతర స్వతంత్ర అభ్యర్థులకు సంబంధించి స్వతంత్ర అభ్యర్థిగా గుడే వెంకటేశ్వర్లు నామినేషన్, మరో స్వతంత్ర అభ్యర్థి మాకేెడి ప్రసాద్ నామినేషన్, మరో స్వతంత్ర అభ్యర్థి వడ్డీ లలిత్ కుమార్ నామినేషన్లుకు అంగీకారం తెలిపారు.

నామినేషన్లు తిరస్కరించబడిన వారిలో వైసిపి తరపున నామినేషన్ వేసిన రాపాక వెంకట్రాం, తెలుగు దేశం తరపున నామినేషన్ వేసిన సునీల్ రాజ్ నక్కా, స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఇసుకపట్ల ఇమ్మానియేల్ కుమార్, మరో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కావూరి మధుసూదన్ రావు, మరొక స్వతంత్ర అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి కొండేటి వారు ఉన్నారు.

అసెంబ్లీకి ఆమోదం పొందిన అభ్యర్థులు

జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో నామినేషన్ల పరిశీలన అనంతరం ఆమోదం పొందిన నామినేషన్ల వివరాలు జిల్లా కలెక్టర్ శుక్ల శుక్రవారం తెలిపారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 21 అభ్యర్థులు పోటీలో ఉండగా నామినేషన్ల పరిశీలన అనంతరం 18 మంది అభ్యర్థుల నామినేషన్ల ఆమోదం పొందగా ముగ్గురు నామినేషన్లు తిరస్కరించబడ్డాయి ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి మొత్తం 22 అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీల అనంతరం 17 మంది అభ్యర్థులు నామినేషన్లు ఆమోదం పొందాయని ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 18 మంది అభ్యర్థులు ఉండగా శుక్రవారం నిర్వహించిన నామినేషన్ల పరిశీల అనంతరం 14 అభ్యర్థులు ఆమోదం పొందాలని, నలుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. మండపేట అసెంబ్లీ నియోజకవ ర్గానికి సంబంధించి 16 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీల అనంతరం 13 మంది అభ్యర్థుల ఆమోదం పొందారని ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి 21 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీలన అనంతరం 16 మంది అభ్యర్థులు ఆమోదం పొందారని ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయి.

అమలాపురంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

రాజోలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 15 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీలన అనంతరం 11 మంది అభ్యర్థుల ఆమోదం పొందాలని నలుగురు అభ్యర్థుల నామినేషన్ లో తిరస్కరించబడ్డాయి. పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 17 మంది అభ్యర్థులు ఉండగా నామినేషన్ల పరిశీల అనంతరం 15 మంది అభ్యర్థులు ఆమోదం పొందారని ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు.

రామచంద్రపురం నుంచి బరిలో 16 మంది పోటీ

రామచంద్రపురం సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్ ల పరిశీలన స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించారు. దీనిలో ఆరుగురు అభ్యర్థుల నామినేషన్ తిరస్కరించగా మిగిలినవారు ఎంఎల్ఎ అభ్యర్థు లు పోటీలో ఉన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు ఇవి. కోట శ్రీనివాసరావు, పిల్లి సూర్యప్రకాష్, మాత రాణి సుబ్రహ్మణ్యం, వాసంశెట్టి సుభాష్, జుత్తుగ వెంకట్రావు, బర్ల శ్రీనివాస్ యాదవ్ ఆకెళ్ళ ముఖలింగారావు, కాటే సుబ్రమణ్యం, కొయ్య బంగారు బాబు, గుత్తుల పెదరాజు, చెక్కా సుజాత మడికి చంద్రశేఖర్, గుత్తుల శ్రీ సూర్యేంద్రనాథ్ బాబూజీ, బర్ల పార్వతి దేవి, ఎర్రంశెట్టి వీర వెంకట సత్యనారాయణ రామరాజు, లంక ప్రవీణ్ లు మే 13న జరిగే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులని ఆర్‌డిఒ కార్యాలయం ప్రకటించింది. మరో ఆరు నామినేషన్లను తిరస్కరించినట్లు వివరించారు.

14 నామినేషన్లు ఆమోదం

కొత్తపేట నియోజకవర్గం(47) లో మొత్తం 18 నామినేషన్లలో 4 నామినేషన్లను స్క్రూట్నీలో తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి జి వి సత్యనారాయణ తెలిపారు.

ముమ్మిడివరంలో..

ముమ్మిడివరం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో శుక్రవారం స్క్రూట్నీ పరిశీలన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు ఎన్నికల పరిశీలకులు సమక్షంలో నిర్వహించారు. ఆర్‌ఒ కార్యాలయం నందు రిటర్నింగ్ అధికారి మరియు పరిశీలకులు కలిసి వచ్చిన నామినేషన్లకు సంబంధించిన నియోజకవర్గ అభ్యర్థులు మరియు మద్దతు దారుల సమక్షంలో చేపట్టగా మొత్తం 22 మంది 38 సెట్లు దాఖలు చేయగా ప్రధాన పార్టీలకు చెందిన వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉండటంతో వైసిపి నుండి ఒకరు, టిడిపి నుండి ఇద్దరు, కాంగ్రెస్ నుండి ఒకరు ఉపసంహరించుకోవడంతో మరొక స్వతంత్ర అభ్యర్థి పోటీ చేసే వయస్సు సరిపోకపోవడంతో అనర్హుడిగా ప్రకటించారు. దీనితో 22 మంది కి ఐదుగురివి సక్రమంగా పోవడంతో 17 మంది సక్రమంగా ఉన్నట్లు ఆర్వో మదన్ మోహన్ తెలిపారు.

తూర్పు గోదావరి జిల్లాలో ..

రాజమహేంద్రవరం రూరల్ సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జిల్లాలో శుక్రవారం రాజమహేంద్రవరం పార్లమెంటుకు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబందించి రిటర్నింగ్ అధికారులు ఈ నెల 18 నుంచి 25 వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు చేసిన ఆయా అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించి సక్రమంగా ఉన్న నామ పత్రలను ఆమోది ంచడము, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా లేని నామినేషన్లను తిరస్కరించామని కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత తెలిపారు.

రాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలో నామినేషన్లు తిరస్కరించిన అభ్యర్థులు

వైసిపి 1) గూడూరి రాధిక 2) రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) - వారా ప్రభాకర్ 3) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ - చేట్రోలు చైతన్య 4) పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా విజయ భాస్కర లక్ష్మి పులగం 5) యుగతులసి పార్టీ - కోటగిరి శ్రీనివాస్, స్వతంత్ర అభ్యర్థులు 6) కొల్లపు వేణు7) గొలుగూరి వెంకట లక్ష్మీ నారాయణ రెడ్డి

గోపాలపురంనియోజకవర్గం

గోపాలపురం సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శుక్రవారం గోపాలపురం(ఎస్‌సి) అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 18 నుంచి 25 వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు చేసిన ఆయా అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించి సక్రమంగా ఉన్న నామినేషన్లు ఆమోదించడము, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా లేని నామినేషన్లను తిరస్కరించామని స్పెషల్ డిప్యూటీ కలెక్టరు - రిటర్నింగ్ అధికారి కె.ఎల్. శివజ్యోతి తెలిపారు.

నామినేషన్ సక్రమంగా ఉన్న అభ్యర్థుల వివరాలు

1) వైసిపి-తానేటి వనిత 2) బిఎస్ పి - భారతరావు సిర్రా 3) టిడిపి- మద్దిపాటి వెంకటరాజు 4) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ - పొడదాసి మార్టిన్ లూథర్ 5) జాతీయ జనసేన పార్టీ -పెనుమాక వెంకటరత్నం 6) ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ -బాతుల వేణు 7) జై భారత్ నేషనల్ పార్టీ - శ్రీనివాసరావు ములగాల ...స్వతంత్ర అభ్యర్థులుగా 8)జొన్నకూటి బాబాజీరావు 9) దొడ్డిగర్ల నాగార్జున 10) ముక్కవల్లి వెంకటరమణ 11) రాపాక హరీష్ కుమార్.

నామినేషన్లు తిరస్కరించిన అభ్యర్థుల వివరాలు

1) టిడిపి-వినోదకుమారి పెనుమాక 2) నవరంగ కాంగ్రెస్ పార్టీ - మద్దిపాటి వెంకటేశులు.. స్వతంత్ర అభ్యర్థులు 1) కాతి శ్రీలక్ష్మి 2)దేశాబత్తుల వీరేంద్ర విజయకుమారి అభ్యర్థుల వివరాలు వెల్లడించారు.

రాజానగరం నియోజకవర్గం

రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఈ నెల 18 నుంచి 25 వ తేదీ వరకు దాఖలైన నామినేషన్లు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అనుగుణంగా పరిశీలించగా సక్రమంగా ఉన్నవి తిరస్కరించినవి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణి ప్రకటించారు.

నామినేషన్లు సక్రమంగా ఉన్న అభ్యర్థులు

1) వైసిపి-జక్కంపూడి రాజా, 2) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్-ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెదబాబు), 3) బిఎస్‌పి-రవికుమార్ ఎల్లామిల్లి, 4) రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్(సెక్యులర్)-కొత్తపల్లి భాస్కరరామం, 5) జనసేన పార్టీ బత్తుల బలరామకృష్ణ తండ్రి గంగారావు, 6) జాతీయ జన సేన పార్టీ - బత్తుల బలరామకృష్ణ తండ్రి పేరు రామారావు బత్తుల, 7) నవరంగ కాంగ్రెస్ పార్టీ-బత్తుల బలరామ కృష్ణ తండ్రి శ్రీనివాసరావు బత్తుల, 8) ఇండియా ప్రజా బందు పార్టీ-మద్దా వెంకట్రావు (జాషువ), 9) జై భారత్ నేషనల్ పార్టీ-పి. సత్యనారాయణ, స్వతంత్ర అభ్యర్థులు 10) ఆనంద కుమార్ బర్రె, 11) కుసుమే గాంధి, 12) బత్తుల బాలబ్రహ్మం, 13) బత్తుల వెంకటలక్ష్మి భర్త బలరామ కృష్ణ బత్తుల, 14) బత్తుల వెంకటలక్ష్మి భర్త సత్యమూర్తి బత్తుల.

నామినేషన్లు తిరస్కరించిన అభ్యర్థుల వివరాలు ఇవి..

1) వైసిపి-గంధ రాజశ్రీ, 2) స్వతంత్ర అభ్యర్థి బత్తుల వందనాబిక, 3) భారతీయ చైతన్య పార్టీ-కష్ట కట్టా, 4) భారత చైతన్య యువజన పార్టీ - జక్కంపూడి సత్తిబాబు.

ప్రచారానికి మరింత పదును

(మొదటి పేజీ తరువాయి)

నియోజక వర్గాలతో బాటు ఆదివారం జగ్గంపేట, ప్రత్తిపాడులలో జరుగనున్న సభల్లో పాల్గొని మాట్లాడతారు.

ఓట్ల లెక్కలతో బిజీబిజీ

పోలింగ్ బూత్ ల వారీగా ఎవరెవరికి ఎన్ని ఓట్లు పడతాయనే అంశంపై ప్రధానంగా అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. ప్రాంతాల వారీగా బూత్ ల వారీగా తమకు అనుకూలంగా, ప్రతికూలంగా ఉన్న ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. అవసరమైతే వ్యతిరేకంగా ఉన్న ఓటర్లను కలిసి ప్రసన్నం చేసుకునే పనిలో అభ్యర్థులు, వారి అనుచరులు నిమగ్నమై ఉన్నారు. ప్రధానంగా అధికార పార్టీ నేతలు వాలంటీర్లను ద్వారా ఓటర్ల వివరాలను సేకరించి అనుకూల అంశాలపై చర్చిస్తున్నారు. అవసరమైతే ప్రలోభపెట్టి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

వైసిపి అవినీతి కోటలు బద్దలు కొడదాం...

(మొదటి పేజీ తరువాయి)

6 గంటలకు జరగాల్సిన ఈ సభ రాత్రి 9:45కు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్, టిడిపి నాయకులు రేయి శ్రీను, ఆకుల రెశ్వంత్ రాయ్, సుజల జయకృష్ణారంగారావు, సి హెచ్.దొరబాబు, చింతపల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

డీజిల్ తరలిస్తున్న ట్రక్కు సీజ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సరిహద్దు ప్రాంతమైన ఫ్రెంచ్ యానాం నుంచి అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ట్రక్కు వాహనాన్ని స్పెషల్ స్క్వాడ్ అధికారుల దాడి చేసి సీజ్ చేసినట్లు ముమ్మిడివరం పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని జాతీయ రహదారి 216 పై శుక్రవారం స్పెషల్ స్క్వాడ్ అధికారులు చెకింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న సుమారు 2000 లీటర్ల డీజిల్ ట్రక్కు వాహనాన్ని గుర్తించారు. దీని విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందని గుర్తించి, స్క్వాడ్ అధికారులు అదుపులోకి తీసు కుని ముమ్మిడివరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ విచారణలో సంగీతం వెంకటరాజు అనే వ్యక్తి యానాం నుంచి డీజిల్‌ను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. దీనితో డీజిల్ ట్రక్కు వాహనాన్ని సీజ్ చేసి సంగీతం వెంకట రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముమ్మిడివరం ఎస్ఐ డి.సురేష్‌బాబు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి - రాజానగరం

మండలంలో దివాన్ చెరువు జాతీయ రహదారి దాటుతుండగా మోటారు సైకిల్ ఢీకొని ఒక మహిళ మృతి చెందింది. గ్రామానికి చెందిన వర్రే గౌరీ శంకరుల (55) జాతీయ రహదారి ఆనుకుని ఉన్న వినాయకుడు గుడికి వెళ్ళి రహదారి దాటుతుంది. రాజమహేంద్రవరం నుంచి వస్తున్న వాహనం ఆమెను వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ప్రాంతాల్లో కేంద్ర సాయుధబలగాలు, స్థానిక పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించారు. జిల్లాలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా మరియు ఓటర్లలో ధైర్యం నింపి, వారిని చైతన్యవంతులను చేయుటకు ప్రతిరోజు ఫ్లాగ్ మార్చ్ లు, అవగాహన కార్యక్రమాలు, పీస్ కమిటీ మీటింగ్లు నిర్వహిస్తున్నట్లు ఎస్‌పి జగదీష్ తెలిపారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా వారికి సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని అన్నారు. ఎవరు ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

ఇంటింటా ప్రచారం చేస్తున్న మంత్రి వేణు సతీమణి

మంత్రి వేణు సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

వైసిపి రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ సతీమణి వరలక్ష్మి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం నగర పరిధిలోని 18వ డివిజన్ అంగాడ సత్యప్రియ ఆధ్వర్యంలో ఐదు బళ్ల మార్కెట్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ ప్రాంతంలోని ప్రతి ఇంటికి వెళ్లి, అక్కడి వ్యాపారులను కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తన భర్త వేణుని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి రాజగోపాల్, సింహచలం, రాజమౌళి, దుంపా చంద్రరెడ్డి, డాక్టర్ బాబ్జీ, పడమటి కామరాజు, నాగమణి పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ బూత్ సందర్శన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పోలింగ్ బూత్‌లో ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఎస్‌పి జగదీష్

నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్‌పి పి. జగదీష్ పర్యటించారు. పోలింగ్ జరిగే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్టవలసిన ముందస్తు భద్రత ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. జిల్లాలోని రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గం - వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల గురించి సంబంధిత పోలీసు అధికారులతో కలిసి పరిశీలించి, ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు మరియు ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించడం జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు అందరూ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ పుల్లారావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాహితీవేత్త గౌరీ నాయుడుకి సత్కారం

ప్రజాశక్తి - పిఠాపురం

గౌరీనాయుడిని సత్కరిస్తున్న ప్రొఫెసర్ సీతారత్నం

పట్టణానికి చెందిన యువ రచయిత, సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరీ నాయుడుకి విశాఖ పట్నంలో నిర్వహించిన సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనంలో సాహితీ సత్కారం జరిగింది. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర విశ్వ కళాపరిషత్, పరిశోధనా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఆంధ్ర విశ్వవిద్యాలయం సెమినార్ హాల్లో నిర్వహించిన సాహిత్య రంగ ప్రతినిధుల సదస్సులో పాల్గొని ఆధునిక సాహిత్యంలో సామాజిక చైతన్యం అనే అంశంపై ఉపసన్యసించినట్లు తెలిపారు. ముగింపు సభలో సదస్సు సంచాలకులు ప్రొఫెసర్ అయ్యగారి సీతారత్నం, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్, సాహిత్య రత్న అయ్యల సోమయాజుల ప్రసాద్, కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నరసింహారావు తదితరుల చేతుల మీదుగా సత్కరించారని తెలిపారు.

ఎల్ఐసి ఉద్యోగుల చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి

వేసవికాలంలో దాహార్తుల కోసం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎల్ఐసి రాజమండ్రి డివిజన్ నూతన సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యా రాణి అన్నారు. శుక్రవారం స్థానిక మోరంపూడి జీవిత బీమా డివిజనల్ కార్యాలయం ముందు ఎల్ఐసి ఉద్యోగులు మరియు స్వర్ణాంధ్ర సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కూలింగ్ వాటర్ మరియు మజ్జిగ చలివేంద్రాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సామాజిక బాధ్యతతో ఏర్పా టు చేసిన చలివేంద్రం పాదచారులకు దాహార్తులకు ఉపయోగ పడాలని దీనిని నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర రాంబాబును ఆమె అభినందించారు. ఈ సందర్భంగా సంధ్యారాణిని మహిళా ఉద్యో గులు పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.కోదండరామ్, నూతన మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ, సీనియర్ మేనేజర్లు కళ్యాణ్, శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం నాయకులు కిషోర్, గన్నయ్య, సుబ్బరాయశాస్త్రి, పట్నాయక్ ఈశ్వరరావు, శ్రీనివాస్ సాయి, రాజు, వేంకటేశ్వరరావు విద్వాన్, ఆనంద్ పాల్గొన్నారు.

కళానైపుణ్యానికి చిరునామా విశ్వబ్రాహ్మణులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమావేశంలో మాట్లాడుతున్న రుడా ఛైర్మన్ రౌతు

కళా నైపుణ్యానికి విశ్వ బ్రాహ్మణులు గీటురాళ్ళుగా నిలుస్తారని రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. ఈనెల 30న నగరంలో నిర్వహించనున్న విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం నిమిత్తం సన్నాహక సమావేశాన్ని శుక్రవారం స్థానిక కోటగుమ్మం డౌన్‌లో శ్రీ గౌరీ విలాస్ విశ్వ బ్రాహ్మణ సత్రంలోనిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతి అభివృద్ధి కోసం ఈ నెల 30న జరిగే ఆత్మీయ సమావేశానికి విశ్వ బ్రాహ్మణ సంఘీయులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. మన బలం చూపించి అడగాల్సిన తరుణం వచ్చిందని చెప్పారు. ఈ సన్నాహక సమావేశానికి రాజమండ్రి అర్బన్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లక్కోజు వీరభద్ర రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, విశ్వ బ్రాహ్మణ సంఘ కార్యదర్శి అములోజు శివప్రసాద్, అనుపోజు వెంకటరమణ, ముసినాడ సాగర్, కొమ్మోజు రాధాకృష్ణ, కొమ్మోజు దుర్గారావు, రత్నం, గోపి పాల్గొన్నారు.

నేడు తాగునీటికి అంతరాయం

ప్రజాశక్తి - యానాం

ప్రజా పనుల శాఖకు సంబంధించి టౌన్ వాటర్ వర్క్స్‌లో నిర్వహణ పనులు జరుగుతున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం పూట మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, ఫ్రాన్స్ తిప్ప, కురసంపేట గ్రామాలకు మంచినీటి సరఫరా అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఇల్లు నిర్మించడానికి, కార్లు, రోడ్లు, పశువులు కడగడానికి మంచి నీటిని వాడరాదని కోరారు. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు.

చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆయా చెక్ పోస్టులలో తనిఖీలను ముమ్మరం చేయాలని విజయవాడ ఎస్ఇబి డిప్యూటీ కమిషనర్ శంకరయ్య సెబ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని సుంకరపాలెం, పోలేకుర్రు, వై-జంక్షన్లలోని చెక్ పోస్టులను, తాళ్ళరేవు సెబ్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడారు. చెక్ పోస్టుల వద్ద గస్తీ ముమ్మరం చేయాలని, మద్యం, నాటు సార అక్రమ తరలింపుపై నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. అనంతరం ఆయన రికార్డులను పరిశీలించి పట్టుబడిన మద్యం నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఇబి ఎస్ఐ చిట్టిబాబు పాల్గొన్నారు.

వార్డుల్లో వైసిపి అభ్యర్థి పర్యటన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని 10, 11, 25 వార్డుల్లో వైసిపి రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి మార్గాని భరత్ రామ్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్లీ రాష్ట్రంలో జగన్ సీఎం కావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో రాజమహేంద్రవరం అర్బన్‌లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కనిగిరి విశ్వేశ్వరరావు, S/o. సుబ్బారావు, డో.నెం. 1-28, జడేరు, గంగవరం మండలం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. **4853/1984, Dt. 8-6-1984, సబ్‌రిజిస్ట్రార్ రాజమండ్రి** నెంబరు గల దస్తావేజు **ది. 24-4-2024వ తేదీన** నా ఇంటి నుండి సదరు దస్తావేజు ప్లాస్టిక్ కవరులో పెట్టుకొని మోటార్ సైకిల్ వెనుక హుక్కుకి తగిలించుకొని వెళ్ళుచుండగా రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్ద పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

కనిగిరి విశ్వేశ్వరరావు
డో.నెం. 1-28, జడేరు, గంగవరం మండలం
తూ॥గో॥జిల్లా, సెల్: 9493895577

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తుని మండలం, వెలమ కొత్తూరు గ్రామం, డోర్ నెం. 8-27/బి కాపురస్తులు పావాడ పాములు గారి కుమారుడు పావాడ రమణ గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఆస్తి తాలూకు ది. 1-11-2023 తేదీన సూరెడ్డి నరసింహం గారి వద్ద కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం. 12483/2023 (SRO, తుని)కి సంబంధించిన లింకు దస్తావేజు అనగా ది. 29-6-2020 తేదీన ఇత్తంశెట్టి అప్పలనాయుడు గారి వల్ల క్రియం పొందిన దస్తావేజు నెం. 3597/2020 (SRO, తుని)ను జిరాక్స్ నిమిత్తం ది. 12-04-2024వ తేదీన నా క్లయింటు ఇంటి నుండి వెలమ కొత్తూరు గ్రామంలో తలుపులమ్మ తల్లి గ్రౌండ్ ఎదురుగా ఉన్న జిరాక్స్ షాపునకు తీసుకొని వెళ్ళుచుండగా సదరు లింకు దస్తావేజు 3597/2020 పడిపోయినది. కావున ఎవరికైన ఈ దస్తావేజు దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు గాని, నా క్లయింటుకు గాని తెలియజేయగలరు.

నా క్లయింటు సెల్: 8790536258

యు.విజయలక్ష్మి, అడ్వకేట్, కాకినాడ

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి మహిళలు

సుభాష్ సతీమణి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- రామచంద్రపురం

కూటమి బలపరిచిన రామచంద్రపురం నియోజకవర్గంలో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సతీమణి సునీత, సోదరి శ్రీమతి సత్యతో కలిసి పట్టణంలోని 23వ వార్డులో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు . ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు కార్యక్రమం వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ బాల లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, వైట్ల గజలక్ష్మి, అడపా లక్ష్మి, సంధ్యారాణి , జాస్తి చక్రవర్తి , కొనసా శ్రీనివాసరావు, ఈదల దొరబాబు గుణ్ణం వినోద్ ,సతీష్ తదితులుపాల్గొన్నారు.

పలు గ్రామాల్లో జగ్గిరెడ్డి పర్యటన

ఆత్రేయపురం: సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకుని నియోజవర్గ వైసిపి అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి శుక్రవారం మండలంలోని పులిదిండి, వసంతవాడ, తాడిపూడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలోని ప్రతీ ఇంటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి సారధ్యంలో అర్హత ఉన్న ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ప్రతీ గడపకూ అందించామని, గత పాలకుల్లా ప్రజలను మోసం చెయ్యకుండా అభివృద్ధి చేసి చూపించామన్నారు. వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై వోటు వేసి మరలా అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

గుమ్మిలేరులో బండారు ప్రచారం

ఆలమూరు : కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు మండలంలోని గుమ్మిలేరు నుంచి జనసేన ఇంఛార్జీ బండారు శ్రీనివాస్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి శుక్రవారం ముందుగా ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. గుమ్మిలేరుతో పాటుగా మోదుకూరు, నర్సిపూడి, చెముడులంక, బడుగువానిలంక ప్రచారం నిర్వహించారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వెలిచేరు గ్రామం నుంచి శుక్రవారం వైసిపిని వీడి పలువురు టిడిపిలో చేరారు. వీరికి కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందనే నమ్మకంతో, అందరికీ మంచి జరుగుతుందనే నమ్మకంతో పార్టీలో చేరామని, సత్యానందరావు గెలుపుకు కోసం పనిచేస్తామని టిడిపిలో చేరినవారు అన్నారు. కార్యక్రమంలో కవల సత్యనారాయణ, వరదా సూరిబాబు, కొప్పుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లూటుకుర్రులో వైసిపి ఎంఎల్ఎ, ఎంపీ అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి -మామిడికుదురు

లూటుకుర్రు లో పి గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాల్ మరియు ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ రావు శుక్రవారం ప్రచారం నిర్వహించారు సంక్షేమాన్ని చూసి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని వారు కోరారు ఈ ప్రచారంలో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి, జెడ్పిటిసి సభ్యుడు కసిరెడ్డి అంజిబాబు, కటకంశెట్టి ఆదిత్య, చింత రామకృష్ణ, కొమ్ముల రాము, కుసుమ శ్రీధర్, గెడ్డం మంగా లక్ష్మి, జక్కంపూడి వాసు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో సెలవు

ప్రజాశక్తి-అమలాపురం

పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు సాధారణ ఎన్నికలు, 2024- పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్లు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన సంస్థలకు కౌంటింగ్ కోసం నిర్ణయించిన రోజున స్థానిక సెలవులు ప్రకటించామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా శుక్రవారం పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులకు అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ రోజున స్థానిక సెలవు ప్రకటించేందుకు అధికారం ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. 13.05.2024 సోమవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్లు, పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయబడిన సంస్థలకు సెలవును, కౌంటింగ్ జరిగే జూన్ 4న సెలవు దినంగా ప్రకటించిందన్నారు. 2024 మే 13న సోమవారం పోలింగ్ జరిగే అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సాధారణంగా నివాసముంటున్న ఉద్యోగుల విషయంలో, నియోజకవర్గం వెలుపల పని చేసే స్థలం ఉన్నట్లయితే, సాధారణ కార్మికులతో సహా ఓటర్లు సంబంధిత నియోజకవర్గం వెలుపల పని చేస్తున్న వ్యక్తి, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 135B (1) ప్రకారం పొడిగించబడిన వేతనంతో కూడిన సెలవు ప్రయోజనానికి అర్హులన్నారు. ఎన్నికల సంఘం యొక్క సూచనల దష్ట్యా, జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలన

ప్రజాశక్తి-అమలాపురం

పోలీస్ అబ్జర్వర్ గా అమలాపురం పార్లమెంట్ కు నియమితులైయిన కర్ణాటక కేడర్ ఐపిఎస్ అధికారి చంద్రకాంత్ శుక్రవారం స్ట్రాంగ్ రూమ్స్ ను పరిశీలించారు. శ్రీనివాస ఇంజినీరింగ్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన రూమ్స్ పరిశీలన తో పాటు చుట్టూ భద్రత తదితర అంశాలను డిఎస్పి మహేశ్వర రావు ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన సమస్యత్మకా పోలింగ్ స్టేషన్లుగా గుర్తింపు పొందిన ఈదరపల్లి, జనుపల్లి గ్రామాలను సందర్శించారు. ఆయన వెంట ఎఎస్పి బాషా, డిఎస్పి మహేశ్వరరావు, రూరల్ సిఐ వీరబాబు, పట్టణ సిఐ క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల కు సంబంధించి ఏమయినా ఫిర్యాదు లు ఉంటే నేరుగా తన పర్సనల్ నెంబర్ కు ఫోన్ చేయాలని అబ్జర్వ్ చంద్రకాంత్ కోరారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలిస్తున్న అబ్జర్వర్

'సువిధ' దరఖాస్తుల వివరాల పరిశీలన

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

సువిధా ద్వారా అనుమతుల కోసం ఆన్లైన్ ద్వారా, నేరుగా వొచ్చిన దరఖాస్తులు వివరాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఆన్లైన్ ద్వారా వస్తున్న దరఖాస్తులకు సంబంధించి నేరుగా ఆయా అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆయా ప్రతులను అందజేయాల్సి ఉంటుందని కలెక్టర్ మాధవీలత తెలియజేశారు. సి విజిల్ కి వస్తున్న ఫిర్యాదులను 33 నిమిషాల్లోగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎమ్‌సిసి ఉల్లంఘనలకు సంబంధిత నియోజక వర్గాల వారీగా రికార్డులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆమేరకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ద్వారా నోటీసు అందజేస్తున్నట్లు తెలిపారు. మీడియా మానిటరింగ్ విభాగంలో 16 న్యూస్ ఛానళ్ల ద్వారా జిల్లాకి చెందిన ప్రతికూల, అనుకూల వార్తలను మూడు షిఫ్ట్ లలో సిబ్బందిని నియమించి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయా వివరాలను రిజిస్టర్లలో టైం లతో కూడి నమోదు చేస్తున్నట్లు కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. ఈ సందర్శన లో జిల్లా రెవిన్యూ అధికారి జి..నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్. కృష్ణ నాయక్, డిపి ఆర్వో ఐ. కాశయ్య, రూడా విసి బి.బాల స్వామీ, మార్కెటింగ్ ఏ డీ ఎమ్. సునీల్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం

మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన మాతామరియు శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా కిల్కారి యాప్ పై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాల నియంత్రణే లక్ష్యంగా కిల్కారి సేవలు వాయిస్ కాల్స్ సేవలతో మాత, శిశు ఆరోగ్యానికి భద్రత, గర్భిణులు, బాలింతలు శిశువుల ఆరోగ్యం పై భారత ప్రభుత్వం ప్రత్యకమైన దష్టి సారించిందన్నారు. మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అన్నారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహార నియమాలు, వైద్య పరీక్షలు తదితర అంశాల పై అప్రమత్తం చేసేందుకు కిల్కారి పేరిట వాయిస్ కాల్స్ అందించేందుకు ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. గర్భిణి వివరాల నమోదు చేయించుకొనేటప్పుడు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు ఈ కిల్కారి వాయిస్ కాల్స్ వస్తాయన్నారు. మహిళ గర్భం దాల్చిన నాలుగవ నెల నుంచి పాలిచ్చే తల్లుల వరకు, బిడ్డకు ఏడాది వయస్సు వచ్చేవరకు 72 సార్లు వాయిస్ కాల్స్ సందేశాలు వచ్చేలా కిల్కారి కార్యక్రమాన్ని డిజైన్ చేశారన్నారు గర్భిణులు, పాలిచ్చే తల్లుల మొబైల్‌కు డాక్టర్ అనిత అనే కల్పిత వైద్యురాలి వాయిస్ తో ఆరోగ్యపరమైన సూచనలు, తీసుకోవాల్సిన పోషకాహారం, చేయున్చుకోవాల్సిన వైద్య పరీక్షలు వంటి అంశాలను వివరిస్తారన్నారు ఈ కాల్ సమయం సుమారు 1 నిమిషం 30 సెకండ్లు కావున ప్రతి గర్భవతి పూర్తిగా వినడానికి ప్రయత్నించాలి అన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం గూర్చి ప్రతి గర్భవతి కి అవగాహన కల్పించే దిశగా ఆశ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ప్రతి నెలా మొదటి మంగళవారం జరుగు ఆశా డే మీటింగ్ సందర్భంగా ఆశా కార్యకర్తలకు కిల్కారి మొబైల్ అకాడమీ గురించి అవగాహన కల్పించేందుకు ఈ అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, డిఐ ఓ.రాజకుమారి డిపిహెచ్ఎన్ ఒ.వసంత లక్ష్మి మరియు ఎస్‌పిఎం ఎల్.రాజు ఆశ నోడల్ ఆఫీసర్లు , ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారులు, వైద్యసిబ్బంది తదితరులు

టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామంలో శుక్రవారం టిడిపి నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాలు వివరించారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కూటమి బలపరిచిన కొవ్వూరు నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం మళ్లీ వస్తే రాష్ట్రంలో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు రాబోయే ఎన్నికల్లో అసెంబ్లీకి సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు, కేతా సాహెబ్, నాదెళ్ల నాని, కరుటూరు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ అనంతలక్ష్మి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని మాచర, మాచరమట్టలు, శ్రీరాంపురం, గ్రామాల్లో నియోజకవర్గ కూటమి బలపరిచిన టిడిపి అభ్యర్థి, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావుకు మద్దతుగా మాజీ ఎంఎల్ఎ రెడ్డి అనంతలక్ష్మి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కూటమి విజయంతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గ అభ్యర్థికి అహర్నిశలు కష్టించి పనిచేసిన ఎంఎల్ఎ వేగుళ్ళను అమలాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ కూటమి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌ను ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవలసిన అవసరం ప్రజలపై ఉందన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజలకు చేసినది శూన్యమన్నారు. గ్రామాల్లో పర్యటించిన ఆమె ఇంటింటికీ తిరుగుతూ కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఆమె వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. గ్రామాల్లో పర్యటించిన ఆమెకు మహిళలు అడుగడుగునా హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఐజి, ఎస్‌పి

ప్రజాశక్తి-చాగల్లు

రాజమహేంద్రవరం కు అధికారిక పర్యటనకు వచ్చిన ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి కడియం మండలం వేమగిరి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్న పోలింగ్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల కోణంలో ఎటువంటి విఘాతం కలగకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు గురించి స్థానిక డిఎస్పి మరియు సిఐ లకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఎల్ అండ్ ఒ అడిషనల్ ఎస్పి పి.అనిల్ కుమార్, సౌత్ జోన్ డిఎస్పి యం.అంబికా ప్రసాద్, కడియం సిఐ బి. తులసీధర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఐజి, ఎస్పి తదితరులు

సినీ గ్లామర్ కలిసొచ్చేనా..?

-పవన్‌కు మద్దతుగా నటుల ప్రచారం
-సెల్ఫీల కోసం ఎగబడుతున్న జనం

ప్రజాశక్తి - పిఠాపురం

నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. దీంతో శుక్రవారం నుంచి ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు వివిధ రకాల హామీలను ఇవ్వడం పరిపాటిగా మారింది. దీంతోపాటు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడం జరుగుతోంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి సినీ గ్లామర్ తోడయితే ఫలితాలు వస్తాయనే నమ్మకం అభ్యర్థుల్లో ఉంది. ఇది గత ఎన్నికల ప్రచారాల్లోనూ చూశాము. అయితే పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రత్యక్షంగా పోటీ చేయడంతో సినీ గ్లామర్ మరింతగా పెరిగింది. గతంలో ఆయనను వెండితెరపై చూసిన అభిమానులు నేడు ప్రత్యక్షంగా చూసిన అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఆ అభిమానం గతంలో మాదిరిగా కాకుండా ఓటు రూపంలో మారుతుందా? లేక కేవలం అభిమానానికే పరిమితం అవుతుందా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి.

గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ సభలకు లక్షలాదిగా అభిమానులు పాల్గొనే వారు. అందుకే ఆయన తిరుపతి, భీమవరం అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేశారు. ఆ రెండు నియోజకవర్గాల్లో నిర్వహించిన బహిరంగ సభలు, రోడ్డు షోలకు లక్షలాదిగా అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. అయితే గత ఎన్నికల్లో పవన్ కల్యాణ్ రెండు నియోజకవర్గాల్లోనూ ఓటమిని మూటగట్టుకున్నారు. నాడు వచ్చిన అభిమానులంతా కేవలం ఆయనను సినీ హీరోగా మాత్రమే చూశారని, వారి అభిమానం ఓటు రూపంలో మారలేదని తేటతెల్లం అయ్యింది.

పిఠాపురంలో మహిళలతో మాట్లాడుతున్న డాన్స్ మాష్టార్ జానీ(ఫైల్ ఫొటో)

ప్రస్తుతం అధికార వైసిపిని ఓడించేందుకు టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి ఎన్నికలకు సిద్ధం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే వైసిపిపై పవన్ కల్యాణ్ మాటలదాడిని తీవ్రతరం చేశారు. అదే స్థాయిలో వైసిపి నుంచి పవన్‌పై మాటల దాడి కొనసాగుతోంది. పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న పవన్ కల్యాణ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడించాలని కంకణం కట్టుకున్న వైసిపి అధిష్టానం మండలానికో మంత్రి, సిట్టింగ్ ఎంఎల్ఎలను అక్కడే పెట్టింది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకున్న పవన్ కల్యాణ్ సైతం ఆచితూచీ అడుగులు వేస్తున్నారు. తన అన్న, సినీనటుడు నాగబాబు పిఠాపురం కేంద్రంగానే ఉండి అన్ని వ్యవహారాలను సక్కపెడుతున్నారు. ఆయనకుతోడుగా జబర్దస్త్ కామెడీ నటులు హైపర్ ఆది, సద్దాం, నెల్లూరు నాగరాజు, గబ్బర్ సింగ్ టీం, డాన్స్ మాస్టర్ జానీ, 30 ఇయర్స్ పధ్వీరాజు పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. బృందాలుగా విడిపోయి వీరంతా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. వారి పర్యటనకు పెద్దఎత్తున ప్రజలు రోడ్లపైకి పెద్దఎత్తున వస్తున్నారు. ఈ సందర్భంగా సందడి వాతావరణం నెలకుంది. వారితో వయస్సుతో పనిలేకుండా పిల్లలు, యువకులు, మహిళలు, వృద్ధులు సైతం సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడుతున్నారు. ఇదంతా బాగానే ఉన్నా సినీ నటుల ఎన్నికల ప్రచారానికి తండోపతండాలుగా రోడ్లపైకి వస్తున్న ప్రజలంతా ఓటు రూపంలో పవన్‌కు మద్దతు ఇస్తారా? అనే ప్రశ్న స్థానికంగా వ్యక్తం అవుతోంది. అయితే ప్రచారంలో పాల్గొంటున్న నటులు మాత్రం పవన్ వైపు ప్రజలు మొగ్గ చూపుతున్నారని, ఆయన గెలుపు ఖాయమనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. పవన్ కల్యాణ్‌కు ఉన్న మెగా అభిమానంతోపాటు, నటుల ప్రచారం జనసేనకు ఏ మేరకు కలిసివస్తోందనేది వేచిచూడాల్సిందే.

కాకినాడ సిటీలో నామినేషన్ల పరిశీలన పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ

నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్ఒ వెంకటరావు

కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం ముగిసింది. పోటీ చేసే అభ్యర్థులు, ప్రతిపాదకుల సమక్షంలో సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకట రావు నామినేషన్లను పరిశీలించారు. మొత్తం 22 మంది కాకినాడ సిటీ అసెంబ్లీ నుంచి నామినేషన్లు వేశారు. వీటిలో ఐదు నామి నేషన్లను వివిధ కారణాలతో తిరస్కరించా రు. 17 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్ర మంగా ఉన్నట్లు తేలింది. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 29 వరకు గడువు ఉండడంతో అదే రోజు బరిలో నిలిచే తుది అభ్యర్థుల జాబితా తేలనుంది. ఈ సమా వేశంలో ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు నాయుడు, అనిల్, పవన్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

'ఇండియా' అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రణాళిక కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిలో ఉన్న పార్టీల అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం పెద్దాపురం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు అధ్యక్షతన సిపిఎం మం డల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందు సిపిఎం ఎన్నికల ప్రణాళిక కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనం తరం ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతతత్వ బిజెపిని, ఆ పార్టీతో జత కట్టిన టిడిపి, జనసేన కూటమిని, నిరం కుశ పాలన అందించిన వైసిపిని ఈ ఎన్ని కల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరపరపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, యాసలపు రమేష్, గరగపాటి పెంటయ్య, దారపురెడ్డి కృష్ణ, రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మి, చల్లా విశ్వనాథం పాల్గొన్నారు.

27న పవన్ వారాహి సభ

మీడియాతో మాట్లాడుతున్న తుమ్మల రామస్వామి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణంలో ఈనెల 27 శనివారం సాయంత్రం పవన్ కల్యాణ్ వారాహి సభను నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త మంచెం సాయి గృహంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రానికి మంచి చేయాలన్నా లక్ష్యంతోనే టిడిపి, బిజెపితో కలిసి కూటమిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. కూటమి బలపర్చిన జనసేన కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి నిమ్మకాయల చిన రాజాప్ప విజయం కోసం పవన్ సామర్లకోట రానున్నారని తెలిపారు. 27వ తేదీ శనివారం సాయంత్రం 5:30 గంటలకు స్టేషన్ సెంటర్‌లో జరిగే సభలో ఆయన మాట్లాడతారని, కావున నియోజకవర్గ ప్రజలు, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పిట్టా జానకి రామారావు, పెంకే వెంకట లక్ష్మి, సరోజ, తోట సాయి, లక్ష్మన్ దివాకర్, కటారి శ్రీను పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట

టిడిపిలో చేరిన వారితో చినరాజప్ప

మండలంలోని చంద్రపాలెం గ్రామానికి చెందిన వైసిపికి చెందిన పలువురు టిడిపి పెద్దాపురం నియోకవర్గ అభ్యర్థి, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో టిడిపిలో చేరారు. శుక్రవారం అచ్చంపేట నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారికి రాజప్ప కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభిమానులకు పవన్ అభివాదం

ప్రజాశక్తి - తాళ్లరేవు, కాజులూరు

కాజులూరు మండలం కోలంక వద్ద నమస్కరిస్తున్న పవన్

రాజోలు నియోజకవర్గంలో వారాహి విజయ యాత్ర అనంతరం పవన్ కల్యాణ్ హెలికాప్టర్ సాంకేతిక లోపం ఏర్పడడంతో ముమ్మడివరం నియోజవర్గం మీదుగా తాళ్ళరేవు మండలం సుంకరపాలెం జంక్షన్‌కు శుక్రవారం రాత్రి 8 గంటలకు చేరుకున్నారు. పలువురు అభిమానులు, కూటమి నాయకులు సుంకరపాలెం జంక్షన్‌కు తరలిరాగా పవన్ కళ్యాణ్ అభిమానులకు అభివాదం చేశారు. అలాగే ముమ్మిడివరం మురమళ్ళ మీదుగా కాజులూరు మండలం కోలంక, కుయ్యేరు మీదుగా దాక్షారామ వెళ్లే మార్గంలో కోలంక వద్ద బారీగా స్వాగతం తెలిపారు. కొద్ది నిమిషాలు కోలంక సెంటర్లో కొద్దిసేపు ప్రజలందరికీ అభివాదం తెలిపారు. కోలంకలో రామచంద్రపురం నియోజక వర్గ ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి ద్రాక్షారామ వెళ్లారు. పవన్ కళ్యాణ్ వెంట భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వేములపాటి అజయ్ కుమార్

నేడు గొల్లప్రోలులో వరుణ్ తేజ్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పిఠాపురం

జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా శనివారం గొల్లప్రోలు మండలంలో ప్రముఖ సినీ హీరో కొణిదెల వరుణ్‌తేజ్ ఎన్నికల ప్రచారం నిర్వహించబోతునట్టు జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ తెలిపారు. చేబ్రోలు పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరుణ్ తేజ్ గొల్లప్రోలు మండలంలో తాటిపర్తిలో మధ్యాహ్నం 3 గంటలకు ప్రచారం మొదలు పెట్టి వన్నెపూడి, కొడవలి, చందుర్తి మీదుగా దుర్గాడ వరకూ ప్రచార ర్యాలీ, రోడ్డు షో నిర్వహిస్తారన్నారు. కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పంచకర్ల సందీప్, జ్యోతుల శ్రీనివాస్, పిల్లా శివశంకర్ పాల్గొన్నారు.

పెద్దాపురంలో నామినేషన్ల పరిశీలనలో సీతారామారావు

రెండు నామినేషన్ల తిరస్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం, పిఠాపురం

పెద్దాపురం నియోజకవర్గానికి సంబంధించి వచ్చిన నామినేషన్లలో రెండింటిని తిరస్కరించినట్లు ఆర్ఓ జె.సీతారామారావు తెలిపారు. శుక్రవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన స్క్రూట్నీలో టిడిపి డమ్మీ అభ్యర్థి నిమ్మకాయల రంగనాగ్, వైసిపి డమ్మీ అభ్యర్థి దవులూరి దొరబాబు నామినేషన్లను రద్దు చేసినట్లు తెలిపారు. మిగిలిన 10 నామినేషన్లు సక్రమంగానే ఉన్నాయని తెలిపారు. అలాగే పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం ముగిసింది. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆర్ఒ ఎస్.రామసుందర్‌రెడ్డి అభ్యర్థులు, ప్రతిపాదకుల సమక్షంలో నామినేషన్ పత్రాలను పరిశీలించారు. మొత్తం 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, వీటిలో ఒక నామినేషన్ పత్రంలో వైసిపి అభ్యర్థికి ప్రత్యామ్నాయంగా పేర్కొన్నారని దీంతో ఆ నామినేషన్‌ను తిరస్కరించినట్లు తెలిపారు. 22 మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అభ్యర్థులు, ప్రతిపాదకులు, ఎఆర్ఒలు కె.లక్ష్మి, ఎం.ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ ఉషారాణి

ఓటుపై ఉపాధి కూలీలకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్లమూరు గ్రామంలో ఉపాధి కూలీలకు శుక్రవారం ఓటు సద్వినియోగంపై ఎంపిడిఒ ఉషారాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేయడం ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు పోలింగ్ శాతం పెంచేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓటింగు యంత్రాల పనితీరు, యంత్రాలపై ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, పంచాయితీ కార్యదర్శి కళపాల్గొన్నారు.

వృద్ధులకు కిరాణా, బియ్యం పంపిణీ

వృద్ధులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ జిపిటి సమీపంలో మానవీయ వృద్ధుల ఆశ్రమంలో రెయిన్బో క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు రెండు నెలలు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. అధ్యక్షురాలు బాలా త్రిపురసుందరి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కర్రి నాని దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వృద్ధులకు కిరాణా, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బాలత్రిపుర సుందరి మాట్లాడుతూ వృద్ధులను ఆదుకుంటే మన కుటుంబ సభ్యులందరూ ఆనందంగా ఉంటూ మంచి ఉన్నత స్థానానికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలోకాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివ రామకృష్ణ, హోప్ ఫర్ చేంజ్ అధ్యక్షుడు లక్ష్మీ నాగేంద్ర, దుర్గా ప్రసాద్, ప్రకాష్, కర్రి నాని, సత్తిబాబు పాల్గొన్నారు.

విద్యార్థినుడిని అభినందిస్తున్న వైసిపి నాయకులు

ఉత్తమ విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని జార్జిపేట ఉప సర్పంచ్ పేర్ని ఆదినారాయణ మూర్తి కుమారుడు పేర్ని సువేంద్ర కౌశిక్ 10వ తరగతిలో 588 మార్కులు సాధించడంతో పలువురు వైసిపి నాయకులు కౌశిక్‌ను అభినందించారు. స్థానిక గోపాల్ గార్డెన్స్‌లో వైసిపి నాయకులు దొరబాబు, కాటంశెట్టి రామూర్తి, గ్రామ కన్వీనర్ రెడ్డి నాగేశ్వరరావు శాలువా కప్పి పూల మాలలతో అభినందించారు. అకుంఠిత దీక్షతో ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దళాల జగదీశ్వర్ రావు, శీలి రాజు, కృష్ణమూర్తి, శ్రీరామ్మూర్తి, పిల్లి కృష్ణ, గుత్తుల గోవింద్, నూకరాజు, కానూరి బాబు, ఆంజనేయులు, చినబాబు,పెంకే ఏడుకొండలు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

పెద్దాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా వేదుల

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా వేదుల సుబ్రహ్మణ్యం ఎంపికయ్యారు. శుక్రవారం కోర్టు కాంప్లెక్స్‌లోని బార్ అసోసియేషన్ భవనంలో నూతన కమిటీ ఎంపిక జరిగింది. సీనియర్ న్యాయవాదులు సాదే నరసింహారావు, సారా రామచంద్రరావు, తాంత్రోతు నూకరాజు లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా పెట్లా రమణ, ఉపాధ్యక్షులుగా మడికి రాంబాబు, సహాయ కార్యదర్శిగా కందుల వెంకటచలం, లైబ్రరీ సెక్రటరీగా సకురు దుర్గారావు, స్పోర్ట్స్ సెక్రటరీగా పేరిశెట్టి బాలకృష్ణ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జమ్మి కృష్ణారావు, బుర్రా వెంకట పద్మావతి, జూనియర్ ఎడ్యుకూటివ్ మెంబర్లుగా ఏడిద ఉమాశంకర్ గణేష్‌కుమార్, పలివెల చినచంటి, వాపవరపు సూర్య ప్రభావతి ఎంపికయ్యారు. నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

ఆదర్శప్రాయుడు రామానుజన్

ప్రజాశక్తి - సామర్లకోట

రామానుజన్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

గణిత పరంగా మన దేశానికి విశేష గుర్తింపు తెచ్చిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జీవితం నేటి విద్యా ర్థులకు ఆదర్శనీయం అని ప్రముఖ గణిత అవధాని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో శ్రీనివాస రామానుజన్ 105వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సాయి రామకృష్ణ, కె.అరుణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామానుజన్ జీవిత విశేషాలు, గణితం లో ఆయన కృషినీ ఆయన వివరించారు. సీనియర్ గణిత ఉపాధ్యాయిని కె.అరుణ మాట్లాడుతూ రామానుజన్ బాల్యంలో గణిత అభిరుచి, రామానుజన్ సంఖ్య 1729 ప్రాముఖ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు కె.అరుణ, బి.శ్రీలక్ష్మి, సిహెచ్ భద్ర, పి.బ్రహ్మానందం, శివ పాల్గొన్నారు.

రెండో రోజూ ఉత్సాహంగా సైన్స్ శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శిక్షకులు

స్థానిక రామారావు పేటలోని ఎసిటి సైన్స్ సెంటర్‌లో క్రియా స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సైన్స్ ప్రయోగాల శిక్షణ శిబిరం 2వ రోజు శుక్రవారం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో జీవశాస్త్రంకు సంబంధించిన అనేక ప్రయో గాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రకృతిలో పక్షుల రకాలు, పక్షుల ద్వారా ప్రకృతి సంరక్షణ వంటి అంశాలపై జగన్నాథరాజు శిక్షణ ఇచ్చారు. స్టెతస్కోప్ ద్వారా హృదయ స్పందన వినడం,స్టెతస్కోప్ తయారీ, మొక్కల కణజాలాలను స్లైడ్స్ ద్వారా మైక్రోస్కోప్ లో పరిశీలించడం, నిశ్వాసం ద్వారా కార్బన్ డయాక్సైడ్ విడుదల నిరూపిత ప్రయోగాలపై జీవశాస్త్ర ఉపాధ్యాయులు బత్తుల వెంకటకృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మానవ మనుగడకు నీటి వనరుల అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

చలివేంద్రం వద్ద మాట్లాడుతున్న ఉమర్ ఆలీషా

పంచ భుతాలలో ఒక్కటైనా నీటిని పరిరక్షించుకోవాలని, భవిష్యత్‌లో నీటి కోసం యుద్ధాలు జరగకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బోటు క్లబ్ వద్ద గల కవి శేఖర డాక్టర్ ఉమర్ ఆలీషా విగ్రహ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పక్షుల చలి వేంద్రం, మజ్జిగ చలి వేంద్రం, పశువుల చలి వేంద్రాలను పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యాంత్రిక ప్రపంచంలో జీవ వైవిధ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మానవాళికి ఈ మండు వేసవిలో మంచినీరు, మజ్జిగ చలి వేంద్రాలతో పాటు, నోరులేని పక్షులకు, పశువులకు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక చలి వేంద్రాలను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నృపికా అధ్యక్షుడు పి. సుబ్రహ్మణ్యం, జెఎన్‌టియు ప్రొఫెసర్ డాక్టర్ మురళీకృష్ణ, రిటైర్డ్ ఆర్‌టిఒ రామచంద్రరావు, రిటైర్డు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు పద్మనాభం పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం సభ్యులు ఎవివి.సత్యనారాయణ, సలాది రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - కరప

మండలంలోని పెద్దకొత్తూరులో టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, జనసేన కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. వచ్చే నెల 13న జరిగే పోలింగ్‌లో జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీ, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గుర్తు గాజు గ్లాసుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భోగిరెడ్డి కొండబాబు, అల్లు గంగాద్రి, బండారు మణికంఠ, అడపా సత్యం, గొల్లపల్లి సూర్యప్రకాష్, టిడిపి నాయకులు అల్లు గంగాధర్, భోగిరెడ్డి గంగాధర్ పాల్గొన్నారు.

మద్యం అమ్మకాలను నివారించాలి

ప్రజాశక్తి - కోటనందూరు

తునిలో సారా, బ్రాందీ అమ్మకాలను నివారించాలని జిల్లా మద్యపాన వ్యతిరేక పోరాట అధ్యక్షులు వేమగిరి తలుపులయ్య, కె.నాగభూషణం అన్నారు. శుక్రవారం తుని వీరవారపు పేట గాంధీ నగర్ పార్క్ ఏరియాలో మద్యం, మాదక ద్రవ్యాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా అధికారంలోకి ఏ పార్టీ వచ్చినా మద్యం అమ్మకాలను నిషేధించడం లో పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మద్యం అమ్మకాలనే ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఓటు అనే ఆయుధంతో వచ్చే రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు ప్రసన్నబాబు, వాతాడ అప్పలకొండ, బోడపాటి చంద్రమ్మ, బోడపాటి దేవి, గంటిపల్లి బాపనమ్మ, ఎద్దు శశిరేఖ, శివకోటి రాఘవమ్మ, తాటిపాక కామెలమ్మ, బర్రె చంటమ్మ పాల్గొన్నారు.

గ్రామాల్లో తెలుగు పద్య శిబిరాలు

ప్రజాశక్తి - సామర్లకోట

విద్యార్థినిని అభినందిస్తున్న స్వామి సేవ్యానంద మహారాజ్

ఈ వేసవి సెలవుల్లో మూడు గ్రామాల్లో విద్యార్థులకు తెలుగు పద్యాలు నేర్పించుటకు తెలుగు పద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని సామర్లకోట మండలం వేట్లపాలెం రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు చెప్పారు. దానికి అవసరమైన 150 చిన్న తెలుగు పద్యాలతో వాడ్రేవు సుందరరావు ప్రత్యేక సంచిక రూపొందించారన్నారు. వేట్లపాలెం రామకృష్ణ సేవా సమితి ధ్యాన మందిరంలో వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి సేవ్యా నంద మహారాజ్ పాల్గొన్నారు. పిల్లల నోట కనీసం ఒక పాతిక తెలుగు పద్యాలైనా మధురంగా చదివించేలా ఉండా లని స్వామీజీ సూచించారు. లలిత వేసవి శిక్షణా తరగతులు ప్రారంభించి స్వామి సేవ్యానంద మహారాజ్ చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం ఇటీవల 10 వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను స్వామీజీ చేతుల మీదుగా మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - పెద్దాపురం

సమస్యలను వివరిస్తున్న కౌన్సిలర్ రాజశేఖర్

ప్రస్తుత వేసవిని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ అధికారులు, సిబ్బంది మంచినీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, డ్రైన్ల పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు ఆదేశించారు. శుక్రవారం పెద్దాపురం కౌన్సిల్ సాధారణ సమావేశం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ లోపంపై అనేక ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వినాయకుని గుడ సెంటర్లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ కూల్చివేసి వదిలేశారని, ఆ ప్రాంతమంతా పిచ్చి మొక్కలతో అపారిశుధ్యంతో కన్పిస్తుందన్నారు. హెచ్‌పి గ్యాస్ సెంటర్ వద్ద కల్వర్టు కట్టి గొయ్యి పూడ్చకుండా వదిలేయటంతో రహదారిలో వెళ్లేవారు ప్రమాదాల భారిన పడుతున్నారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. 2వ వార్డు కౌన్సిలర్ ఆకుల కృష్ణబాపూజీ మాట్లాడుతూ తన వార్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా ఉందన్నారు. మురుగు కాలువలు అనేక చోట్ల పూడుకుపోయి మురుగు రోడ్లపై ప్రవహిస్తుందన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ మాట్లాడుతూ మంచినీటి సరఫరా, పారిశుధ్యం విషయాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్‌లు సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, మున్సిపల్ డిఇఇ ఆదినారాయణరావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, మేనేజర్ జ్యోతి రాణి, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, పప్పల దుర్గారావు, విడదాసరి రాజా, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

నూకాలమ్మ ఆలయానికి రూ.9.66 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలోని నూకాలమ్మ హుండీలను తెరిచి లెక్కించగా రూ 9,66,695 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి తలాటం వెంకట సూర్యనారాయణ తెలిపారు. నూకాలమ్మ జాతర ప్రారంభమైన 20 రోజులకు సంబంధించి హుండీలను దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి పులి నారాయణమూర్తి పర్యవేక్షణలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇఒలు కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, జి.సత్యనారాయణ సమక్షంలో హుండీలను తెరిచి లెక్కింపు జరిపారన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ గవరసాన వీరాస్వామి, ధర్మకర్తలు గంగరాజు, తమ్మారావు, కృష్ణ, త్రిమూర్తులు, మహిళా మండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-మండపేట

విద్యలో ఉన్నతంగా రాణిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ టపా పుల్లేశ్వరరావు అన్నారు. తపాలా ఉద్యోగులు కోటిపల్లి నారాయణరావు కుమారుడు కె.భాస్కర ఫణీంద్ర టెన్త్‌లో 568/600, వాసంశెట్టి గోవింద్ కుమార్తె జాహ్నవి ఇంటర్ మొదటి సంవత్సరం 464/470 అత్యధిక మార్కులు సాధించారు. వీరిని పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ తరపున శుక్రవారం స్థానిక ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పుల్లేశ్వరరావు విద్యార్థులను అభినందనలు తెలిపి సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిభగల విద్యార్థులను తల్లిదండ్రులతో పాటు సాటి ఉద్యోగులు, సమాజం గుర్తిస్తే వారు మరింత కృషి చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని పుల్లేశ్వరరావు అన్నారు. పోస్ట్మాస్టర్ కె.జానకి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కొండపల్లి సూర్యనారాయణ, కె.నారాయణ రావు, జి.వెంకట్రావు ఎండిఎం షరీఫ్, కె. ఈశ్వరరావు విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడారు. ఇటు వంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కొండపల్లి సూర్య నారాయణకు పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ అభినందనలు తెలియ జేసింది.

విద్యార్థులను అభినందిస్తున్న పోస్టల్ సిబ్బంది, నాయకులు

రంజాన్ ఉపవాసాల అనంతరం అజ్మీర్ వెళ్తున్న పోస్ట్మ్యాన్ యండి కరీముల్లాను ఉద్యోగులంతా అభినందించారు.

29న పి.గన్నవరంలో జగన్ ఎన్నికల ప్రచార సభ

ప్రజాశక్తి - అంబాజీపేట

వైసిపి అధినేత, సిఎం వైఎస్.జగన్ ఈ నెల 29న పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట సెంటర్లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో ఎంఎల్ఎ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఆదేశాల మేరకు మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్ర శేఖర్ ఆధ్వర్యంలో స్థానిక అప్పన వారి కల్యాణ మండపం నందు శుక్రవారం నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. సిఎం జగన్ పర్యటన లో బహిరంగ సభ ప్రాంగణంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సూచనలు సలహాలు ఇచ్చారు. బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మంతెన రవిరాజు,నేలపూడి స్టాలిన్ బాబు,దొమ్మేటి సత్యమోహన్, వాసంశెట్టి పెదబాబు, పేరి శ్రీను, ముత్తాబత్తుల ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

చెక్‌పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద గస్తీ నీ మరింత కట్టుదిట్టం చేయాలని ఎస్ఇబి డిప్యూటీ కమిషనర్ శంకరయ్య ఆదేశించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఎస్ఇబి స్టేషన్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నాటు సారా, మద్యం అక్రమ తరలింపులపై ప్రత్యేక నిఘా పెట్టి కేసులు నమోదు చేయాలన్నారు. వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యం సీసాలను వాహనాల వివరాలను రికార్డులను ఆయన పరిశీలించారు. ఈయన వెంట ఎస్ఇబి ఎఈఎ ఎస్.అమర బాబు, స్థానిక సిఐ డి.రామారావు, ఎస్ఐ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఇబి డిటి శంకరయ్య

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ముమ్మిడివరం ఎంపిపి కోలా గంగాభవాని సూచించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు శుక్రవారం ఎంపిపి గంగా భవాని అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పని తీరుపై సమీక్షించారు. అయినా పురం పంచాయతీ పరిధిలో బాడవ ప్రాంతంలో కుళాయిలకు అక్రమ మోటారు కనెక్షన్లు పెట్టడంతో శివారు ప్రాంతాలకు తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ మోకా రామారావు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో 9 గంటలు విద్యుత్ సరఫరా లేకపోవడంతో టాంక్‌లు నిండక స్టోరేజ్ సమస్య ఏర్పడుతోందని, విద్యుత్ శాఖ అధికారులు 9 గంటలు విద్యుత్ సరఫరా చేసే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రామారావు కోరారు. దీనిపై ఎంపిడిఒ నరసింహారావు స్పందిస్తూ తక్షణమే ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ పర్యవేక్షణలో టీమ్ లను ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడి రాకుండా తగు చర్యలు చేపడతామని హామీఇచ్చారు. గృహ నిర్మాణ రంగానికి సంబంధించి ఎటువంటి బిల్లులు పెండింగ్ లేవని, ఇటీవల 425 మంది లబ్ధిదారులకు సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల ఖాతాలకు జమ చేశామని వర్క్ ఇన్‌స్పెక్టర్ వేణు తెలిపారు. సిహెచ్.గున్నేపల్లి ఎంపిటిసి సభ్యురాలు గొలకోటి దుర్గా హను మాట్లాడుతూ సిహెచ్.గున్నేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ కి రోడ్డు సక్రమంగా లేకపోవడంతో లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్ట లేకపోతున్నారని అన్నారు. ఇదే సమస్యను గతంలోనూ అధికారుల దృష్టికి తీసుకువచ్చామని గుర్తు చేశారు. అదే విధంగా పంట కాలువలలో జనావాసం ఉన్న చోట కాలువ లకు నీరు వచ్చే లోపు పాంచాల లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ నరసింహారావు, జెడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకర రావు, సూపరింటెండెంట్ ఎఎన్.శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, అధికారులు తదితరులు

పరిసరాల శుభ్రతతో వ్యాధుల నిర్మూలన

ప్రజాశక్తి-ఆలమూరు

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు నిర్మూలించవచ్చునని పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ సువర్ల, డాక్టర్ మల్లికార్జునరావు, డాక్టర్ భవాని శంకర్ అన్నారు. మండలంలోని చొప్పెల్ల పిహెచ్‌సి పరిధి చెముడులంకలో 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని వైద్య సిబ్బందితో కలిసి వారు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలన్నారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్నాయన్నారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఒ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యనారాయణ, హెచ్‌వి ఎఆర్‌బి.మణి, హెచ్ఎస్.శివప్రసాద్, ఎఎన్ఎంలు మంగాయమ్మ, శ్రీలక్ష్మి, రాజమణి, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

257 మందికి పరీక్షలు

రామచంద్రపురం ఉచిత ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం వెలంపాలెం లోని రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణం లో ఏర్పాటు చేశారు. వైద్య శిబిరం లో 257మంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వైద్య శిబిరంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి.సందీప్ నాయుడు, రామచంద్రపురం ఏరియా హాస్పటల్ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ సురేష్, జనరల్ సర్జన్ బి.సౌమ్య కంటివైద్యులు ఆలీ పాల్గొని వైద్య సేవలు అందించారు. వైద్య సిబ్బంది వివిధ రకమైన వ్యాధుల గూర్చి అవి రాకుండా మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. గర్భిణులు తీసుకోవలసిన పోషకాహారము గురించి చిన్న పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గూర్చి అవగాహనకల్పించారు..కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నార్ని గంగాధర్, హెచ్‌వి.వరలక్ష్మి, సెక్రెటరీ ప్రసాద రెడ్డి , ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చెముడులంకలో వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యాధికారి డాక్టర్ సువర్ల

'వెలి'పై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం కుందూరు గ్రామంలో గల ఇళ్ల రమణ కుటుంబాన్ని వెలి వేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కె.గంగవరం తహశీల్దార్‌కి శుక్రవారం బాధితుడు, నాయకులు వినతిపత్రం అందించారు. ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వి.భీమ శంకరం, పిడిఎస్‌యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకుడు .బి.సిద్ధూ మాట్లాడుతూ కె .గంగవరం మండలం కుందూరు రైల్వే కాలనీలో కూలి చేస్తూ బతుకుతున్న ఇళ్ల రమణ కుటుంబాన్ని అదే సామాజిక వర్గానికి చెందిన కుల పెద్దలు సంఘం నుండి వెలి వేయడం అమానుషమన్నారు. కాలనీలో శెట్టిబలిజలు చందాలు వేసి రామాలయం నిర్మాణం చేయగా ఇళ్ల రమణ, తన భార్య శ్రమదానం చేసి రూ.2,500లు విరాళం ఇచ్చారని శెట్టిబలిజ సంఘానికి పెద్దలు కాదా సత్యనారాయణ , పెంకె వెంకటేశ్వరరావు, వనసాల రమణలు కక్షపూరితంగా వెలివేశారన్నారు సాంఘిక బహిష్కరణ జరిగి నెల రోజులు కావస్తున్నా అధికారులు, పోలీసు స్పందించలేదన్నారు. ఇళ్ళ రమణ కుటుంబాన్ని రాజకీయ కుట్రతో సాంఘిక బహిష్కరణ చేయడం దుర్మార్గమని అన్నారు. జిల్లా పోలీసు అధికారులకు, సంబంధితాధికారులకి ఫిర్యాదు చేసి నెలరోజులైన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక బహిష్కరణ చేసిన కాదా సత్యనారాయణ, పెంకె వెంకటేశ్వరరావు, వనసాల రమణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని, సమగ్ర దర్యాప్తు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమం లో ఇళ్ళ రమణ, నాగరాజు, కుమార్ స్వామి, శ్రీను తదిరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఓటు వజ్రాయుధమని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భవాని అన్నారు. సార్వత్రిక ఎన్నికలు పురస్కరించుకుని స్వీప్ యాక్టివిటీ కార్యక్రమం లో శుక్రవారం భాగంగా ఆత్రేయపురం గ్రామం ఉపాధి కూలీలకు, లొల్ల గ్రామంలో వ్యవసాయ కూలీలకు, వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో యాత్రికులకు తో పాటు, నూతన వధూవరులకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఇటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుని సరైన నాయకున్ని ఎంచుకోవాలని ఆమె పేర్కొన్నారు కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఉండి మండలం మహదేవపట్నం చెందిన పొట్ల సీతా రాముడు, జ్యోతి దంపతులు రూ.1,00001 విరాళాన్ని శుక్రవారం ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే యాత్రికులకు స్వామివారి దర్శించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం సుమారు లక్ష వరకు యాత్రికులు వస్తారని అంచనా వేశామన్నారు. వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఏడు వారాల నోము నోసే యాత్రికులకు ఇబ్బంది తలెత్తకుండా ఏడు ప్రదక్షణలు చేసేందుకు ఆలయ మాడవీధులలో టెంట్లు, క్యూలైన్లో యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. యాత్రికులకు విశ్రాంతి తీసుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. యాత్రికులకు చల్లటి తాగునీరు, మరియు మజ్జిగ ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. వికలాంగులకు, వయోవృద్ధులకు, చిన్నపిల్లలకు, ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సిఫార్సు లేఖలు రద్దు చేసినట్లు తెలిపారు. ఎవరిని అనుమతించడం లేదని క్యూ లైన్లలోనే స్వామివారిని దర్శించుకోవాలన్నారు.

జెఇఇ మెయిన్‌లో సంతోష్‌కు ఆలిండియా 368 ర్యాంకు

ప్రజాశక్తి-ఆలమూరు

సత్య సంతోష్

చెముడులంకకు చెందిన కోటా రైస్ వ్యాన్ డ్రయివర్ గారపాటి త్రిమూర్తులు కుమారుడు వీర సత్య సంతోష్ ఇటీవల వెలువడిన జెఇఇ మెయిన్స్ పరీక్షలో ఆలిండియా స్థాయిలో 368 ర్యాంకు సాధించారు. రాజమహేంద్రవరం శ్రీ చైతన్యలో ఇంటర్ చదువుతూ ఈ ఘనత సాధించినట్లు శుక్రవారం విద్యార్థి సంతోష్ తెలిపాడు. సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైసిపి నేతలు నాగిరెడ్డి సత్య నారాయణ పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు సంతోష్‌ను అభినందించారు.

ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ ఫలితాలు

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్లో ఏపి ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్, ఇంటర్ విద్యార్థుల పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో 73 మంది టెన్త్ పరీక్షలు రాయగా 31 మంది ప్రథమ శ్రేణి, 25 మంది ద్వితీయ శ్రేణి, 7 గురు తతీయ శ్రేణిలో ఉత్తీర్ణులు కాగా 10 మంది ఫెయిల్ అయ్యారని అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎన్.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఇంటర్ లో 37 మంది పరీక్ష రాయగా 30 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. వీరిలో 11 మంది ప్రథమ, 14 మంది ద్వితీయ, 5గురు తతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనారని అన్నారు. టెన్త్ 86 శాతం, ఇంటర్ 81 శాతం ఫలితాలు వచ్చినందుకు కో ఆర్డినేటర్ ని, ఉపాధ్యాయ బందాన్ని హెచ్ఎం సాయిరాం అభినందించారు.

రికార్డు స్థాయికి వర్జీనియా ధర

ప్రజాశక్తి - గోపాలపురం

మునుపెన్నడూ లేని విధంగా వర్జీనియా పొగాకుకు రికార్డు స్థాయిలో ధర పలికింది. దేవరపల్లి కొనుగోలు కేంద్రంలో కేజీ రూ.307కు అమ్ముడైంది. దీంతో పొగాకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోపాలపురం టొబాకో బోర్డు రైతులు వేలం కేంద్రానికి 1210 బేళ్ల అమ్మకానికి పెట్టుకోగా 1044 బేళ్ల కొనుగోలు జరిగింది. అత్యధిక రేటు రూ.324 కాగా అత్యల్ప ధర రూ.235 పలికింది. సరాసరిన రూ.303.94 గిట్టుబాటు ధర లభించింది. ఈ ఏడాది కొనుగోళ్ల ప్రారంభంలో కేజీ పొగాకు రూ.240 ధర పలికింది. దీంతో రైతులు నిరాశ చెందారు. వేలంకేంద్రంకు బేళ్లను సైతం రైతులు తీసుకొచ్చేందుకు విముఖత వ్యక్తం చేశారు. ఈ ఏడాది తుపాను కారణంగా వర్జీనియా పంట తీవ్రంగా దెబ్బతింది. దీంతో రైతులు దెబ్బతిన్న పంట స్థానంలో రెండోసారి పంటవేయాల్సి వచ్చింది.

గోపాలపురం కొనుగోలు కేంద్రంలో పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న బయ్యర్లు

అంతర్జాతీయంగా పొగాకు పంట ఉత్పత్తి తగ్గిపోయింది. దీంతో స్థానికంగా ఉన్న విదేశీ దేశీయ పొగాకుకు డిమాండ్ పెరిగింది. అందుకు అనుగుణంగా ఎగుమతుల ఆర్డర్లు కూడా రావడంతో వర్జీనియా ధర రికార్డు స్థాయికి చేరింది.

దేవరపల్లి వేలం కేంద్రానికి 1033 బేళ్లు అమ్మకానికి రాగా వాటిలో 837 కొనుగోల చేసినట్లు తెలిపారు .అత్యధిక ధర రూ.327 పలకగా అత్యల్ప ధర రూ.238 చొప్పున కొనుగోలు చేశారు. సరాసరి రూ.301.82 ధర పలికింది.15 కంపెనీలు వేలంలో పాల్గొన్నట్లు మేనేజర్ ఎం.ఆదిశేషయ్య, ఆక్షన్ సూపరింటెండెంట్ అమూల్ డి.శ్యామ్ తెలిపారు. ఐటిసి బైరు, ఆదర్శ్, జిపిఐ, తిరపతి రెడ్డి, పోలిశెట్టి కంపెనీ శ్రీనివాసరావు, ముస్తఫా కంపెనీ కొడమంచిలి శ్రీనివాసరావు, ఎలైట్ సురేంద్ర రాజు, డెక్కన్, నాగరాజు, అలెన్స్ సుబ్బారావు, బొమ్మిడాల రెహమాన్, మద్ది లక్ష్మి కంపెనీ శ్రీనివాస్, యార్లగడ్డ కంపెనీ బయ్యర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఎంఒ వెంకుమాంబ

రైల్వే స్టేషన్‌లో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎస్‌సి రైల్వే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్, రైల్వే ఆసుపత్రి సమీపంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అడిషనల్ డివిజనల్ ఇంజనీర్ ఎం.గణేషన్, డివిజనల్ మెడికల్ ఆఫీసర్ మోతా వెంకుమాంబ వీటిని శుక్రవారం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేస్టేషన్‌లో 1వ నెంబరు ప్లాట్ ఫామ్ వద్ద, రైల్వే హాస్పిటల్ వద్ద వీటిని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్లు హనేల్ మోహన్‌సింగ్ రాజ్‌పుత్, ఎస్‌వి.భద్రరావు పాల్గొని సేవలందించారు. ఎ.ఆదిత్య, ఎస్.ఈశ్వర్‌ప్రతాప్ సహకారంతో వీటిని ఏర్పాటు చేశారు.

దాడి ఘటనపై డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి - సీతానగరం

దళిత యువకునిపై పెత్తందారుల దాడి ఘటనపై ఎస్‌సి, ఎస్‌టి సెల్ డిఎస్‌పి రత్నస్వామి శుక్రవారం విచారణ నిర్వహించారు. మంగళవారం రాత్రి రఘుదేవపురంలో వినాయకుని గుడి వద్ద ఉన్న చెరువు గట్టుపై నుంచి రాగంపేటకు చెందిన దళిత యువకుడు స్కూటీపై వెళ్తున్నాడు. వెనుకన మరో నలుగురు యువకులు బైకులపై వెళ్తున్నారు. ఈ సమయంలో హారను కొట్టారు. హారన్ కొట్టిన వెంటనే పక్కకు తప్పుకోకపోవడండో వారు వినాయకుని గుడి వద్ద సునీల్‌ను ఆపారు. కులం పేరుతో దూషించి పక్కన ఉన్న టైల్స్ ముక్కలతో దాడి చేశారు. ఈ దాడిలో సునీల్‌కు తలపై, పక్కబెముకల్లో, చేతిపైన, ఎడమ తుంటిపైన బలమైన గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సీతానగరం ఎస్ఐ రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత యువకుడిని వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యుల రిపోర్ట్, బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు సిద్ధా కోటేష్, సిద్ధా సాయి, బొంగు సాయి, సూరి లక్ష్మణ్ అనే యువకులపై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసును నమోదు చేశారు. దీనిపై డిఎస్‌పి విచారణ చేపట్టారు. చుట్టుపక్కల సాక్షులను విచారించారు. అనంతరం దాడికి ఉపయోగించిన టైల్స్ ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఇంకా దర్యాప్తు చేస్తున్నామని డిఎస్‌పి తెలిపారు.

పిఠాపురంలో భారీగా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురంలో భారీగా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సెబ్, కాకినాడ సబ్ డివిజన్ పోలీస్, పిఠాపురం పోలీసులు నాలుగు బృందాలుగా అధికారులు తనిఖీలు చేసి అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాకినాడ డిఎస్‌పి కె.హనుమంతరావు మీడియాకు వివరాలను వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు నాలుగు బృందాలు దాడులు చేశాయన్నారు. జగ్గయ్య చెరువు ప్రాంతానికి చెందిన సతీష్ కుమార్ ఇంట్లో 250 బాక్స్‌లు, శాలిపేటలో వీర వెంకట సత్యనారాయణ రెడ్డి ఇంట్లో 260 బాక్స్‌లు, బి.వీరబాబుకు చెందిన వైఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్మాణంలో ఉన్న ఇంట్లో 290 బాక్స్‌లు, కుమారపురంలో వి.సువార్తమ్మకు చెందిన ఇంట్లో 215 బాక్స్‌ల్లో నిల్వ చేసిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం దొరికిన ఇళ్లలో ఎవరు లేరని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తామన్నారు. సీజ్ చేసిన మద్యం విలువ రూ.80 లక్షల వరకూ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సిఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ గుణశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ

ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా జవాబుదారీతనంతో నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. రాజమహేంద్రవరం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నామినేషన్ పత్రాల పరిశీలనను నిర్వహించారు. ఈ ప్రక్రియను బాలసుబ్రహ్మణ్యం పరిశీలించి మాట్లాడారు. నామినేషన్ తిరస్కరణకు సంబంధించి అభ్యర్థికి సహేతుకమైన కారణాలు వివరించాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల

గోపాలపురంలో...

నిర్వహణ తీరును సూక్ష్మంగా పరిశీలించడానికి సాధారణ ఎన్నికల పరిశీలకునిగా వచ్చానన్నారు. ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్‌లో మే 12వ తేదీ వరకూ ప్రతి రోజూ సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకూ రాజకీయ పార్టీలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికలకి సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులనైనా నేరుగా అందించొచ్చన్నారు. లేదా 8977935105 నెంబర్‌కు చేయొచ్చని తెలిపారు. నామినేషన్ పరిశీలన వివరాలను ఆర్ఒ దినేష్‌కుమార్ వివరించారు. రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 13 మంది అభ్యర్థుల ద్వారా 21 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయన్నారు. నామినేషన్ పరిశీలన అనంతరం ఇద్దరి నామినేషన్లు తిరస్కరించామన్నారు. భారతీయ చైతన్య పార్టీ తరుపున వేలిగట్ల సుబ్రహ్మణ్యం, వైసిపి తరుపున మార్గాని నాగేశ్వరరావు వేసిన నామినేషన్లను తిరస్కరించామన్నారు. నామినేషన్లు ఉపసంహరణ గడువు ఏప్రియల్ 29 మధ్యహ్నం 3 గంటలతో ముగుస్తుందని అభ్యర్థులకు తెలియజేశామన్నారు.

గోపాలపురంలో సరోచ్ పరిశీలన

గోపాలపురం : సాధారణ పరిశీలకులు కమల్‌కాంత్ సరోచ్ శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. అసెంబ్లీ స్థానానికి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అభ్యర్థుల సమక్షంలో ఆర్ఒ కెవెల్.శివజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రక్రియను సరోచ్ పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిర్వహణ తీరును సూక్ష్మంగా పరిశీలించడానికి సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ధవళేశ్వరం కాటన్ గెస్ట్ హౌస్ నందు ఉదయం 9 నుంచి 10 వరకు మే 12వ తేదీ వరకు రాజకీయ పార్టీలకు, ప్రజలకి అందుబాటులో ఉంటామని తెలియ చేశారు. ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదునైనా నేరుగా లేదా, 8977935106 నెంబర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఆర్ఒ శివజ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 15 నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా నాలుగు తిరస్కరించామన్నారు. వారి వెంట తహశీల్దార్ వనజాక్షి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పి.సువర్ణ తదితరులున్నారు.

నామినేషన్ల పరిశీలన వివరాలను పరిశీలకుని వివరిస్తున్న ఆర్ఒ

వేసవి వినోదం ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి వేసవివినోదం సహకరిస్తుందని కాకినాడ ఉపవిద్యాశాఖ అధికారి ఆర్‌జె.డేనియల్‌రాజు అన్నారు. పాఠశాల విద్యాశాఖ, విబివిఆర్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ చార్టీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వేసవివినోదం ఘనంగా ప్రారంభమైంది. 27 పాఠశాల నుంచి 123 మంది విద్యార్థులు మొదటి రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేనియల్ రాజు మాట్లడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి వేసవి వినోదం సహకరిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఉత్తమ విలువలు కలిగి ఉండాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఎస్.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞాన అభివృద్ధికి వేసవి వినోదం సహకరిస్తుందని తెలిపారు. ఈ వేసవినోదం కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పది రోజులపాటు విద్యార్థులకు ఉపయోగకరమైనటువంటి

వేసవి వినోదం ప్రారంభ సభలో మాట్లాడుతున్న డేనియల్ రాజు

అనేకమైన విషయాలపైన శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంద్రజాలకులు విఎస్‌వి రమణమూర్తి, పప్పెట్రీ శిక్షకులు పిల్లి గోవిందరాజులు పాల్గొన్నారు. పార్యపుస్తక రచయిత కె.వెంకట్రావు 10వ తరగతి విద్యార్థులకు కాంతి అనే అంశంపై ప్రయోగాలతో శిక్షణను ఇచ్చారు. గణిత అవధాని పి.రవిశంకర్ గణితంలో గమ్మత్తులు అనే విషయంపై అనేక విషయాలను వివరించారు.

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

వేసవి వినోదానికి హాజరైన విద్యార్థులు

స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

ప్రజాశక్తి- రాజానగరం

ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను సాధారణ పరిశీలకులు కమల్ కాంత్ సరోచ్ శుక్రవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, కౌంటర్ కేంద్రాలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ అనంతరం ఇవిఎంలను భద్రపరచడం, బ్యాలెట్ యూనిట్స్ స్ట్రాంగ్ రూమ్‌లకు రూట్ మ్యాప్ తదితర వివరాలను అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎన్నికల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.